# కథ

# మౌనంగా

''తను ఆ ... రకం మనిషి..నన్ను అర్థం చేసుకోదు!'' కాఫీ కప్పుని గుండ్ర ...గా తిప్పుతూ అన్నాడు ప్రతాప్.

నేను నవ్వుతూ ''నువె ...ప్పుడైనా నీ శ్రీమతిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించావా?'' అడిగా...

అతని ముఖంలో గాంభీర్యం ప్రవేశించిం...

''ప్రొద్దుట లేస్తే ఎంత టెన్షన్‌గా వుంటాయో ... బిజినెస్ వ్యవహారాలు- నీకు తెలియవా సంధ... ఎప్పుడో ఒక ఆదివారం ఇంట్లో వుంటాను. త... సినిమాకో, బంధువుల ఇంటికో తీసుకెళ్తా... పండుగొస్తే చీరలు కొనిపెడ్తాను. డబ్బొచ్చిన... డల్లా నగలు చేయిస్తాను. ఫ్లాట్ కొన్నాను. కా... కొన్నాను. పిల్లల పేర్లమీద సేవింగ్స్ చేస్తాను. త... నేనేం తక్కువ చెయ్యడం లేదు'' అన్నాడు.

''తను మాత్రం ఏం తక్కువ చేస్తోందీ? రుచి... వంట చేస్తోంది. ఇల్లు నీట్‌గా వుంచుతోంది. పిల్లల్ని పెంచుతోంది. మీ అమ్మానాన్నలకి సేవలు చేస్తోంది. నాలాంటి ఫ్రెండ్స్‌ని ఇళ్లకి తీసుకెళ్తే నవ్వుతూ మాట్లాడి అతిథి మర్యాదలు చేస్తోంది. ఇంకా తననుండి ఏం ఆశిస్తున్నావు?'' అన్నాను.

అతను తలెత్తి నా కళ్లల్లోకి సీరియస్... చూసాడు. ''చెప్పనా?'' అడిగాను.

''చెప్పు'' అన్నాను.

''స్పందన! ఇందాకా నేను జోక్ చేసినప్పు... నువ్వు నవ్వావు చూడూ... అలాంటివి! సాహిత్య... తెలీదు... సంగీతమంటే ఆసక్తి లేదు... ప్రకృ... సౌందర్యం మీద రసాస్వాదన లేదు!...''

అతన్ని ఆపుతూ ''వాకిట నిలబడి అడు... చప్పుడైన యప్పుడెల్ల... ఆత్రముతో నీవె వచ్చితివ... భ్రమపడి చూతు నాథ! అనదనా నీ బాధ?'' సీరి... స్‌గా వుండడానికి ప్రయత్నిస్తూ అడిగాను.

''నా ప్రాబ్లెం నీకు జోక్ అయిపోయిందా? వుడుక్కుంటూ అన్నాడు.

నేను కప్పులు తీసుకెళ్లి సింక్‌లో పెడు...

''సాయంత్రం రవీంద్రభారతిలో పర్వీన్ సుల్తా... కన్సర్ట్ వుంది. నేనూ మా కజిన్ వెళ్తున్నాం... ఇం... టికెట్ ట్రై చేస్తే వస్తావా?'' అన్నాను.

''తప్పకుండా!'' అతని ముఖంలో ఆనంద... తొంగిచూసింది.

ప్రతాప్ చాలా భావుకుడు. చేసే రియల్ ఎస్టే... బిజినెస్సులకీ అతని అభిప్రాయాలకీ పొంతన లేద... విపరీతంగా పుస్తకాలు కొంటాడు. మ్యూజిక్ అం... చెవి కోసుకుంటాడు. ముఖ్యంగా నేను వ్రాసే క... లంటే ఇష్టం చూపిస్తాడు.

'ఆకాశం ఏడురంగుల చీర ఆరేసుకుం... భూదేవి మనసు పడి తన చీరకు ఆ రంగు పువ్వులు కుట్టుకుంటోంది' అని నేను వ్రా... ''ఆహా... ఓహో...'' అంటూ చప్పట్లు కొట్టి క... పడ్డ ప్రతివాళ్లకీ ఆ వాక్యం చదివి వినిపిస్తాడు.

హాస్పిటల్ నుండి అలిసిపోయొచ్చిన రాజీవ్‌తో ''నీ భార్య గొప్పతనం నీకు తెలియడం లేదు రా... తన పేరు చెప్తేనే అందరూ అంత గొప్ప రచయిత్రి మీకు తెలుసా అని నన్ను ఈర్ష్యగా చూస్తుంటారు'' అంటాడు.

రాజీవ్ నీరసంగా నవ్వి ''సంధ్యా... ఓ కప్పు కాఫీ...'' అని మంచం ఎక్కేస్తాడు.

ప్రతాప్ ఎన్నోసార్లు నా కథలు రాజీవ్‌కి చదివి వినిపించాలని ప్రయత్నించి ఓడిపోయాడు. వాళ్లిద్దరూ చిన్నప్పుడు కలిసి చదువుకున్నారు.

నేను వైట్ చుడీదార్‌లో ముస్తాబై సాయంత్రం ప్రోగ్రాంకి బయల్దేరాను.

''సంధ్యా... మనిషన్నవాడికి భావుకత్వం వుండాలి. నువ్వు నాకు చాలా నచ్చడానికి నీ డ్రెస్ సెన్సే ముఖ్యకారణం, ఈవినింగ్స్ లైట్ కలర్స్ ఆహ్లాదంగా వుంటాయి. నిర్మల అర్థం చేసుకోదు. ఎప్పుడూ ముదురు నీలం, ఆకుపచ్చలే కట్టుకుని తయ్యారవుతుంది'' అన్నాడు.

''నువ్వు చెప్పు- నీతో వచ్చినప్పుడు నీకిష్టమైన రంగులు కట్టుకోమని'' అన్నాను.

''కారు తీసుకెళ్తున్నావా?'' అడిగాడు రాజీవ్.

''ఆ... నీకు కావాలా?'' అడిగాను.

''అక్కర్లేదు... జాగ్రత్త!'' అన్నాడు.

''సంధ్యకి నువ్వు జాగ్రత్తలు చెప్పక్కర్లేదులే. షి ఈజ్ వెరీ కాన్ఫిడెంట్'' అన్నాడు ప్రతాప్.

ప్రతాప్ సన్‌డేస్ తప్పకుండా మా ఇంటికొస్తాడు. అతని వల్ల నేను పొగడ్తలకి ఎడిక్ట్ అయిపోతున్నానేమోనని నాకు అప్పుడప్పుడూ అనుమానం వస్తుంటుంది.

''రేపు మా పాపాయి స్కూల్‌కెళ్లాలి. మీటింగ్ వుంది'' అన్నాడు.

అతను తరచూ ''టైం లేదు... చచ్చిపోతున్నాను. టెలిఫోన్ బిల్ కట్టాలి... మా అత్తగారు ఊరెళ్తున్నారు. స్టేషన్‌కెళ్లి రిజర్వేషన్ చేయించాలి... బాబుని డాక్టర్ దగ్గరకి తీసుకెళ్లాలి'' అని చెప్తూ హడావిడి పడిపోతుంటాడు.

రాజీవ్‌కి ఎప్పుడూ అలా టెన్షన్ పడే అవసరం రాలేదు. అన్నీ చూసుకోడానికి నేనున్నాను. అందుకే నేను చేసే స్కూల్ టీచర్ ఉద్యోగానికి రిజైన్ చేసేసాను కూడా! రాజీవ్ ఒక డాక్టర్. అర్ధరాత్రి ఫోన్ వచ్చినా లేచి వెళ్లిపోవాల్సిన ప్రొఫెషన్. అలాంటప్పుడు నేను ఇంట్లో వుండడం చాలా అవసరం అనిపించింది. అలా ఇల్లు చూసుకోవడం నా బాధ్యత అన్నట్లే రాజీవ్ ప్రవర్తిస్తాడు. అలా అని నా సరదాలూ, స్నేహితులూ, వ్యాసకాలూ... వేటికీ అభ్యంతరపెట్టడు.

''నేను ఇంటికి రాగానే నువ్వు కనిపించకపోతే ఎలా?'' అనడు.

''ఈరోజు ఇంత సింపుల్‌గా చేసావేం వంట, పగలంతా ఖాళీనేగా!'' అనడు.

నా చీర గురించీ, నేను వ్రాసే కథల గురించీ, నా వంట గురించీ పెద్దగా పట్టించుకోడు. నాకదే బావుంటుంది. జీవిత భాగస్వాముల మధ్య కాస్త ఎడం వుండాలి... అప్పుడే ఊపిరాడ్తుంది. అన్నింటికీ పట్టించుకుంటూ నావెంట వుండటమో, లేదా తనని అంటిపెట్టుకునే నేనుండాలని డిమాండ్ చెయ్యడమో రాజీవ్ చెయ్యడు.

అందుకే అతను నన్ను పనిగట్టుకు పొగడడన్న బాధ నాకు లేదు!

ప్రతాప్ సమయం వచ్చినప్పుడల్లా నిర్మల గురించి అసంతృప్తి వ్యక్తం చేస్తుంటాడు. నిర్మలంగా నవ్వుతూ నీట్‌గా తయ్యారయి వుండే నిర్మలలో నాకెప్పుడూ ఏ లోటూ కనిపించలేదు మరి!

ప్రతాప్ చెప్తున్న కారణాలన్నీ వింటే మాత్రం అతనికి ఇంట్లో మంచి కంపెనియన్ లేదనిపిస్తుంది. తరచూ అతను 'వేవ్ లెంగ్త్' అన్న పదం ప్రయోగిస్తాడు. నిజంగానే అది కలవకపోతే కలిసి బ్రతకడం దుర్భరమేమో... నాకు ఎన్నడూ రాజీవ్‌లో అలాంటి సమస్య రాకపోవడానికి కారణం నా ఇతర వ్యాసకాలూ, స్నేహితులూనేమో!

నేను బ్యాంక్‌కి వెళ్తుంటే దార్లో ప్రతాప్ ఎదురుపడ్డాడు. చాలా కంగారుగా వచ్చి ''సంధ్యా... మీ ఇంటికే వెళ్తున్నాను. నిర్మల అక్కయ్యగారికి ఏక్సిడెంట్ అయిందిట. అర్జెంట్‌గా తను వెళ్లి చూడాలంటోంది. నేను ఓ ఇంపార్టెంట్ ఎపాయింట్‌మెంట్ తీసుకున్నాను. నువ్వేం అనుకోకుండా... కాస్త తనని హాస్పిటల్ దగ్గర డ్రాప్ చేసెయ్యవా?'' అని రిక్వెస్ట్ చేసాడు.


''బ్యాంక్‌కి అర్జెంట్‌గా వెళ్లాలి ప్రతాప్! పోనీ... నేను నిర్మలని ఆటో ఎక్కిస్తాను'' అన్నాను.

''ఆ ఏరియా నిర్మలకి తెలీదు. ఒక్కత్తీ ఎక్కడికీ వెళ్లడం అలవాటు లేదు. పైగా బాబున్నాడు కూడానూ... ప్లీజ్ నువ్వు తీసుకెళ్తే నాకు ధైర్యంగా వుంటుంది. నువ్వు డబ్బు కోసం బ్యాంక్‌కెళ్లే మాటైతే ఎంత కావాలో చెప్పు ఇస్తాను'' అన్నాడు.

నేను విధిలేక ''సరే'' అన్నాను.

ఆ రాత్రి రాజీవ్‌కి భోజనం పెడ్తూ బ్యాంక్‌కి వెళ్లలేకపోయిన కారణం వివరించాను.

''ఆ హాస్పిటలున్న ఏరియా నిర్మలకి తెలీదు



సరే...
నీకు బాగా తెలుసా?'' అన్నాడు.

''నేనూ మొదటిసారే వెళ్ళడం...'' చెప్పా

''నువ్వైతే ఒక్కదానివీ వెనక్కి వచ్చే ...డం ప్రాబ్లెం కాదా? నిర్మలకైతేనే ప్రాబ్లెమా? ...సారి ఒంటరిగా వెళ్తే... అదే అలవాటు అవుత... దిగా. నీకు కారు డ్రైవింగ్ పుట్టుకతో వచ్చా? చం... ల్లల్ని డాక్టర్ల దగ్గరకి తిప్పడం, బిల్లులూ లైసెన్సు... గా... అన్నీ పెళ్ళికి ముందే అలవాటా? నిర్మల అక్ష... జ్ఞానం లేని పల్లెటూరి అమ్మాయి కాదే!'' అన్నాడు

నేను తెల్లబోయి వింటూ వుండిపో... ను. రాజీవ్ ఇలా మాట్లాడడం నాకు కొత్త!

''పెరుగు!'' అన్నాడు రాజీవ్.

నేను ఆలోచిస్తూనే వడ్డించాను.

★ ★ ★

నాలుగు రోజులు పోయాక మా పాపని స్కూల్లో వదిలిపెట్టి వచ్చేస్తూ నిర్మల ఇ... ి దగ్గ రేనే కదా అని వెళ్ళాను.

నిర్మల చాలా సంతోషించింది. ''నిర్మల ... మీ ఆక్కడ్యుకెలా వుంది?'' అడిగాను.

''ఆరోజు చూడడమే. మళ్ళీ వెళ్ళలేదు. ...య కి తీరుబడి వుండడం లేదు'' అంది.

నాకు ఒళ్ళు మండింది. పాయింట్ ... కింది కదా అని క్లాసు మొదలుపెట్టాను.

''నిర్మలా... అన్నింటికీ భర్తల మీద ఆ... రపడ క్కర్లేదు. ఫర్ ఎగ్జాంపుల్... గ్యాస్ లీక్ ...యిన ప్పుడో, వంటాడు పడి తల చిట్లగొట్టుకు... ప్పుడో ఫ్లాట్‌కి ఫోన్ చేసి అతను వచ్చేదాకా ఎ... చూ స్తావా? అసలెందుకలా ప్రవర్తిస్తావు? చద... రాని

వాళ్ళు కూడా బ్యాంక్‌ల దగ్గర పాస్‌బుక్కులతో కనిపిస్తారు. రిజర్వేషన్ కౌంటర్ దగ్గర నిలబడి ఎవరినైనా సహాయం అడిగి టికెట్ రిజర్వ్ చేసుకొంటారు. నేను చెయ్యలేనూ, వెళ్ళలేనూ, నావల్ల కాదూ అనుకుంటే ఎన్నటికీ ఏదీ రాదు. అది వదిలిపెట్టు... ఎప్పుడూ కూపస్త మండూకంలాగా వంటిల్లూ, పిల్లలేనా? హాయిగా ఏ మ్యూజికల్ నైట్‌కో వెళ్ళడం, లైబ్రరీకెళ్ళి పుస్తకాలు వద వడం... ఏదైనా ఫైన్ ఆర్ట్స్‌లో ఇంట్రెస్ట్ వుంటే సాధన చెయ్యడం చెయ్యొచ్చుగా... చూడు... ఎంత బాగా కుడ్తున్నావో... నలుగురికీ ఈ విద్య నేర్పించొచ్చుగా. అసలు చొరవగా పబ్లిక్‌లోకి రావేం?'' అని ఆగిపోయాను.

నిర్మల అప్పటికే కన్నీళ్ళు తుడుచుకుంటోంది.

''నిర్మలా... సారీ! అనవసరంగా బాధపెట్టాను'' అన్నాను బాధగా.

నిర్మల చిన్నగా నవ్వి ''లేదు సంధ్యా! నువ్వు కరెక్ట్‌గానే అడిగావు. ఇలా అన్నింటికీ అందరి మీదా ఆధారపడి బ్రతకడం ఎంత నరకంగా వుందో నీకు ఇప్పుడైనా తెలియాలి! ప్రతాప్ నన్ను ఏ పనీ చేసుకోనివ్వడు. ఒంటరిగా ఎక్కడికీ వెళ్ళనివ్వడు... చూడు... ఈ మెమెంటో నాకు డిబేట్‌లో వచ్చింది... ఈ కప్పు కాలేజ్‌లో సింగింగ్‌లో వచ్చింది. నేను స్కూల్లో వున్నప్పుడు వాలీబాల్ ఆటలో స్కూల్‌ని రిప్రెజెంట్ చేసేదాన్ని తెలుసా?''

నేను తెల్లబోయి చూస్తుండిపోయాను.

''మొదటి రాత్రే నాకు ప్రతాప్ అభిప్రాయాలు తెలిసిపోయాయి. భార్య అతనిమీద అన్నింటికీ ఆధారపడాలన్నది అతని తత్వం. నేనంటే విపరీతమైన ప్రేమకాబట్టి కష్టపడనియ్యను అంటాడు! నీకేం తెలీదు అని తన ఈగోని సంతృప్తి పరుచుకుంటాడు. ఒక్కరోజు కూడా వంట గురించీ, మా అత్తగారూ వాళ్ళగురించీ తప్ప నాతో సంగీతం గురించో, పుస్తకాల గురించో మాట్లాడడు. మామధ్య ఒక్క పొర ఏర్పడిపోయింది. తను నాకన్నా ఉన్నతమైనవాడూ, నేను తన స్థాయికి ఎదగలేనూ అని అనుకుంటేనే అతను హాయిగా వుండగలడు! నేను అతని మాట కాదని ఇండివిడ్యువాలిటీతో వ్యవహరిస్తే... అతను నన్ను వదిలివెయ్యడమో, లేక మానసికంగా కుమిలి పోవడమో చేస్తాడా!

సంధ్యా... నిన్ను పొగుడ్తాడు కదా... అచ్చు నీలాగే నేను ప్రవర్తిస్తే వూరుకుంటాడనుకున్నావా? రాజీవ్‌తో నేను మ్యూజిక్ ప్రోగ్రాంకెళ్తే భరిస్తాడనుకున్నావా? చీరల బదులు వేరే డ్రెస్ వేసుకుంటే మా అత్తమామల ముందు ఊరుకుంటాడనుకున్నావా? నీలాగే నేనే స్వయంగా వెహికల్ డ్రైవ్ చేసుకుంటూ ఎక్కడికైనా వెళ్తే హర్షిస్తాడనుకుంటున్నావా?... పిచ్చి సంధ్యా... వేరే మగాడి భార్య తనతో సరదాగా చనువుగా వుండాలి... తనతో ప్రతి అభిరుచినీ పంచుకోవాలి... కానీ తన పెళ్ళాం తన కోసం ఎదురుచూస్తూ వంటింటి గడపలోనే వుండాలి అనుకునే సంకుచితత్వం లోంచి ఇంకా ఎనభై శాతం మగాళ్ళు బయటపడలేదు... పడలేరేమో కూడా!'' అంది.

నాణేనికి మరోవైపు ఏవుందో తెలిసిన నేను ఆశ్చర్యంలో వుండిపోయాను. చాలా జాలేసింది... ప్రతాప్ మీద! అతను వేసుకునే హిపోక్రసీ ముసుగు మీద!

'మాచ్ ఫిక్సింగులతో ప్రపంచస్థాయి క్రీడలు గెలిచేవాళ్ళతో, కళలకి ఎవార్డులు సైతం కాసులతో కొనాలనుకునేవాళ్ళతో, భార్యలు తమ ఆధీనంలో వుండాలని మానసికమైన ఒత్తిడుల ద్వారా వాళ్ళని ఒప్పించేవాళ్ళతో ఈ దేశం... పక్కనించి వెళ్తున్న మునిసిపాలిటీ వ్యాన్‌లాగే వుంది!' అనుకున్నాను ముక్కుకి కొంగు అడ్డుపెట్టుకుంటూ.

★

**బలభద్రపాత్రుని రమణి**